# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

శనివారం
03.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# బీఆర్ఎస్ నేతల కడుపులో విషం

## అది మూసీ కాలుష్యంకన్నా ప్రమాదకరం



ఫార్మా కంపెనీల వ్యర్థాలతో మూసీ కాలుష్యం..
మహిళలు గర్భం దాల్చలేని దుస్థితి ఏర్పడింది
మూసీ ప్రక్షాళన చేయాలో, వద్దో చెప్పాలి..
డీపీఆర్ సిద్ధమయ్యాక శాసనసభలో పెడతాం
మూసీని నైట్ ఎకానమీగా మారుస్తాం..
బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహం
గండిపేటకు 20 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తాం..
365 రోజులూ మూసీలో మంచినీళ్లు
కోట్ల రూపాయలు పెట్టి సోషల్ మీడియాలో
నాపై దుష్ప్రచారం ..రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ
బద్నాం.. మూసీ పునరుజ్జీవంపై
అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

11

## మూసీ కంటే రేవంత్ మాటల కంపే ఎక్కువ

ముందు ఆయన నోటిని ప్రక్షాళన చేయాలి
సభను స్పీకర్ ఏకపక్షంగా నిర్వహిస్తున్నారు
జవాబు చెప్పలేక ఎదురుదాడి:హరీశ్



## నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్



**జగిత్యాల:** తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఖరా రయ్యింది. శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం సమకూర్చే రూ. 35.13 కోట్ల నిధులతో నిర్మించనున్న దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలశంకుస్థాపన చేయనున్నారు. ఒకేసారి 2 వే ల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపం నిర్మించ నున్నారు.టి.టి.డి. బోర్డు శనివారం నిర్వహించే కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు , ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి తదితరులు పాల్గొననున్నారు. పవన్ కల్యాణ్ రాక సందర్భంగా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.

## భవనాల క్రమబద్ధీకరణ ప్రకటిస్తాం

న్యాయపరమైన చిక్కులన్నీ త్వరలో పరిష్కరిస్తాం: శ్రీధర్‌బాబు
రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి
రంగారెడ్డి, భువనగిరి జిల్లాల్లో ఏర్పాటు



**హైదరాబాద్, జనవరి 2 :** భవన క్రమబద్ధీకరణ పథకం(బీఆర్ఎస్) ప్రకటిస్తామని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీ చట్టం సవరణలపై జరిగిన చర్చలో ఈ అంశాన్ని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ లేవనెత్తారు. నగరంలో వేలమంది తమ భవనాల క్రమబద్ధీకరణ కోసం వేచిచూస్తున్నారన్నారు. దీనిపై మంత్రి సమాధానమిస్తూ, విద్యుత్తు, నీటి సౌకర్యం పొందుతూ భవన నిర్మాణాల అనుమతి తీసుకోని కుటుంబాలు హైదరాబాద్‌లో పెద్దఎత్తున ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయుతే కొన్ని న్యాయపరమైన సమస్యలు ఉన్నందున వాటిని పరిష్కరిస్తున్నామని వివరించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలన్నీ పూర్తిచేసి బీఆర్ఎస్ ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతించింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మామిడిపల్లిలో విమానాశ్రయానికి సమీపంలో అమిటీ విశ్వవిద్యాలయం, భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్ ముఖీ గ్రామంలో సెయింట్ మేరీస్ రీహాబిలిటేషన్ యునివర్సిటీలు ఉన్నాయి.

## త్వరలో 'ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్ట్'

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జనవరి 2 :** డ్రైవింగ్ లైసెన్సుల జారీలో పారదర్శకతను పెంపొందించేందుకు త్వరలో ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గూడ్స్ వాహనాలకు త్రైమాసిక ట్యాక్స్ ఉందని, దాన్ని 7.5శాతం లైఫ్ ట్యాక్స్‌గా మార్చినట్టు తెలి పారు.ఇది కొత్తగా రిజి స్ట్రేషన్ అయ్యే వాహనాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు మాత్రమే వర్తి స్తుందని చెప్పారు. ఆటోలు, ట్రాక్టర్లు, ట్రైలర్లకు సెస్ వర్తించదని మంత్రి స్పష్టంచేశారు.

## కీలక బిల్లులకు అసెంబ్లీ ఆమోదం



**హైదరాబాద్, జనవరి 2 :**
తెలంగాణ శాసనసభ శుక్రవారం పలు కీలక బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణ మున్సి పాలిటీల (నాలుగో) సవరణ బిల్లు, జీహెచ్ఎంసీకి చెందిన రెండు సవరణ బిల్లులు, తెలంగాణ ప్రైవేట్ యూనివర్సిటీల ఎస్టా బ్లిష్ మెంట్ అండ్ రెగ్యులేషన్ సవరణ బిల్లు, తెలంగాణ మో టర్ వెహికిల్ ట్యాక్సేషన్ సవరణ బిల్లులు ఉన్నాయి.ఇందులో భాగంగా తెలంగాణ ప్రైవేట్ యూనివర్సిటీల ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ సవరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మామిడిపల్లిలో రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు వద్ద ఢిల్లీకి చెందిన అమిటీ యూనివర్సిటీ, భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలో సెయింట్‌మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నారు.

# కేసీఆర్..సభకు రావాలి

ఆరోపణలపై మాట్లాడి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
లేకుంటే బీఆర్ఎస్‌ను దేవుడు కూడా కాపాడలేడు
పాలమూరులో ప్యాకేజీ అమ్ముకున్న హరీశ్‌రావు
ఆయన వల్లే ఆ ప్రాజెక్టు ఇబ్బందుల్లో పడింది
కేటీఆర్, హరీశ్ పిల్లకాకులు.. నాన్న నీడలో పెరిగారు
కేసీఆర్ పిలిచినా ఇక బీఆర్ఎస్‌లోకి వెళ్లను
5న మండలిలో రాజీనామా కారణాలు చెప్తా : కవిత



12

### మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలు

# ధూప దీప నైవేద్యం పథకం కింద మంజూరు

వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

మంథని నియోజక వర్గంలోని పెద్దపెల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ మంత్రిని కోరగా వెంటనే నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేయడం జరిగింది,మంజూరు చేయించినందుకు రామగిరి మండలం ముస్త్యాల గ్రామ ప్రజలు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు కి పాలాభిషేకం చేసినారు. ఈ సందరరేగా ముస్త్యాల



కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుందిల్ల కృష? ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి,ఉపాధ్యక్షుడు సుధామల మొగిలి,నడిపెల్లి రాజేశ్వరరావు,నడిపెల్లి రామ్మోహన్ రావు,సుందిల్ల సురేసు,సుంకరి పోతారాజు,గోసిక నర్సయ్య, నీలం శ్రీనివాస్,మండల రాములు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్టాండ్ పక్కన మద్యం దుకాణాలు

### సర్పంచికి వినతి పత్రం సమర్పించిన గ్రామ ప్రజలు

వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గంలో అక్రమ బెల్ట్ షాపులను వెంటనే మూయించాలి -గ్రామ ప్రజలుపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఊరు అంతర్గాం గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి మద్యం దుకాణాలను మూసివేయాలని గ్రామ సర్పంచ్,కార్యదర్శికి గ్రామ ప్రజలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రోడ్డు పక్కన బస్టాండ్ ఉండటం జరిగిందని, బస్టాండ్ పక్కనే మద్యం దుకాణాలు ఉండటం వలన ఉదయం నుండి రాత్రి వరకు మద్యం బాబులకు అడ్డగా మారడంతో మద్యం బాబులు తాగిన మత్తులో అందరి ని ఇబ్బంది చేస్తున్నారని, మద్యం బాబులు అసభ్య ప్రవర్తన గొడవలు మితిమీరడంతో బస్టాండ్ లో వేచి ఉండే ప్రయాణికులు మహిళలకు



బస్టాండులో వేచి ఉండడానికిభయపడుతున్నారు. బెల్టు షాపులు నిర్వహిస్తూ ప్రజల శాంతి భద్రత రక్షణ కోసం దుకాణదారులు పట్టించుకోవడంలేదు. గ్రామంలో ఈ ప్రధాన సమస్య అయిన మద్యం దుకాణాలను వెంటనే మూసివేయాలని లేనిచో గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామ సర్పంచి ధారవేణి జ్యోతి కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో..షహబాజ్ శభాష్

### నెట్ బాల్ ఆటలో
### ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న షహబాజ్
### మట్టిలో మాణిక్యంగా
### మందమర్రి "కృష్ణవేణి "పాఠశాల విద్యార్థి

వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన కృష?వేణి పాఠశాలలో 9 వ తరగతి అభ్యసిస్తున్న ఎస్.కె షహబాజ్ తండ్రి పేరు షంషీర్ గత డిసెంబర్ 2025 మాసంలో మంచిర్యాల జిల్లాస్థాయిలో నెట్ బాల్ ఆటలో ఉత్తమ ప్రతిభను కనబరిచి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి అందులో ఎంపికై ,రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లాలో నిర్వహించిన నెట్ బాల్ పోటీలలో తన అపారమైనటువంటి క్రీడా పటిమను కనబరిచి ,జాతీయ స్థాయిలో తన పేరును సువర? అక్షరాలతో పొందు పరచుకున్నాడు. జనవరి 8- 2026 రాజస్థాన్ రాష్ట్రంలోని బర్మర్ అనే ప్రాంతంలో నిర్వహిస్తున్న.. 69వ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలలో మన తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించబోతున్న శుభ సందరరేగా..ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ (ఫిజికల్ డైరెక్టర్) రామ్ వేణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణవతి అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల కేరింతల,కరతాల ధ్వనుల సమక్షంలో..పట్టణ ఎస్సై ఎస్.రాజశేఖర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించా



రు. ఈ సందరరేగా..పట్టణ ఎస్సై మాట్లాడుతూ.. ఆటల వల్ల శారీరక,మానసిక ఉల్లాసమే కాకుండా.. జీవితంలో ఉన్నతమైన శిఖరాలను సులువుగా అధిరోహించని, విద్యార్థులు చదువుతోపాటుగా ఆటలలో ముందుండాలని, చరావానికి దూరంగా ఉండాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ రామ్ వేణు మాట్లాడుతూ..మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటుగా ఆటలలో రాణించాల నే..విద్యార్థుల్ని వారి వారి ప్రతిభను బట్టి ,వివిధ క్రీడల్లో జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయిలో,జాతీయస్థాయిలో ఆటలు ఆడే విధంగా విద్యార్థుల్ని ప్రోత్సహించడం"ఆది" నుండి ఉందన్నారు. షహబాజ్ మాట్లాడుతూ..చదువుతోపాటుగా ఆటల వైపు ప్రోత్సహించిన డైరెక్టర్కి అదే విధంగా.. నన్ను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,నా తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

### మానవ హక్కుల పరిరక్షణ రాష్ట్ర కార్యదర్శిగా

## పంజాల బాలరాజు నియామకం

వాస్తవం : సిరిసిల్ల



మానవి హక్కుల పరిరక్షణన తెలంగాణ స్టేట్ వెల్ఫేర్ కార్యదర్శిగాపంజాల బాల రాజుని మానవ హక్కులు, అవినీతి నిరోధక సంస్థ జాతీయఅధ్యక్షులు దేవానంద నాయుడు,నేషనల్ సెక్రటరి భూక్యా శ్రీనివాస్,సౌత్ ఇండియా ఇంచార్జి మహిపాల్ నియమించారు. మానవ హక్కులు,అవినీతి నిరోధక సంస్థ జాతీయ కార్యాలయానికి పంజాల బాలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వైద్య ఆర్థిక సహాయం

## కోసం ఎదురు చూపు



వాస్తవం : వేములవాడ

ఇతనికి తల్లితండ్రులు లేరు. ఇతనికి స్వంత ఇల్లు కూడా లేదు. వేరేవాళ్లు కట్టి విడిచి పెట్టిన ఇల్లు ఉంటే దాంట్లో ఇతనిని పడ వేశారు. ఇతని మేనమామ శుక్రవారం అన్నంతెచ్చి పెడు తున్నారు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఇతనికి కుడి కాలు, కుడి చేతు పడిపోయింది. మెదడులో బ్లడ్ క్లాట్ అయి వేములవాడలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపిస్తే ఇక్కడ ట్రీట్ మెంట్ లేదు. కరీంనగర్ తీసుకొని వెళ్ళమని డాక్టర్లు చెప్పారని, ఇతనికి ఇంకా బ్లడ్ క్లాట్ అవుతుంది. చేతిలో చిల్లిగవ్వ లేక వైద్యం కోసం ఆర్థిక సహాయం కోసం వేములవాడ పట్టణం శివారులోని నాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద శనిగరపు శైను వైద్య ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపుకు ఎదురుచూస్తున్నారు. మానవతా దృక్పథంతో మనకు తోచిన సహాయం అందిద్దాం. సహాయం అందించే దాతలు ట్రస్ట్ ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 89855 88060కు అందిస్తే ట్రస్ట్ ద్వారా కొంతకలిపి శైనుకు మెరుగైన వైద్యపరీక్షలకు సహాయం అందిద్దాం. దీనస్థితిలో ఉన్న శైను కోలుకునేందుకు చేత చేతగా కలిసి ఆర్థిక సహాయం అందించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ విజ్ఞప్తి చేశారు.

### కట్నపల్లి గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులుగా

## మహమ్మద్ ఫయాజ్ నియామకం

వాస్తవం : రామడుగు



చొప్పదండి మండలం కట్నపల్లి గ్రామంలో వెంకటేశ్వర టాటా ఏసీఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ప్రెసిడెంట్గా మహమ్మద్ ఫయాజ్,వైస్ ప్రెసిడెంట్గా రఘుపతి, క్యాషియ ర్గా నవీన్ కుమార్ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అన్ని వేళల ఆటో యూనియన్ అండగా ఉంటుందని, రోజువారి ప్రయాణికులకు,వ్యవసాయ కూలీలకు,పేద ప్రజలకు మొదటి మెట్టు ఆటోనే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న ఉద్యమ కళాకారుల రిలే నిరాహార దీక్షలు

**ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్**

**కళా తపస్వి యెల్ల పోశెట్టి**



**వాస్తవం: వేములవాడ**

ఈనెల 4 న ఉద్యమ కళాకారుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి ప్రకటించారు.తెలంగాణ ఉద్యమ కళా కారుల ప్రధాన కార్యాలయం వేములవాడలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం పక్షాన అంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం నుండి ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు హైదరాబాద్ లోని జయశంకర్ సార్ ప్రాంగణం అల్వాల్ లో ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రారంభం కానుందని,ఉద్యమ కళాకారులు, రచయితలు, కవులు,సాహితీవేత్తలు వివిధ జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కన్వీనర్లు కో-కన్వీనర్లు బాధ్యతలు తీసుకొని దీక్ష శిబిరానికి హాజరై సంఘీభావాన్ని తెలుపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,గడ్డం సుధాకర్, వెన్నమల్ల వెంకటేష్,తదితర జిల్లాల ఇంఛార్జిలు పాల్గొన్నారు.

# డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్ తప్పని సరి

**జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనాల తనిఖీలు**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.....ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్ లో ఉండాలని, వాహనం రివర్స్‌లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద,వెనుక గమనించాలని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహనాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపుతామని వాహన దారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, ప ృథ్వీరాజ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న కరీంనగర్‌లో

# అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్లు



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రిలో జనవరి 5వ తేదీ (సోమవారం) రోజున అన్ని రకాల వ్యాధులకు,ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్,థైరాయిడ్,గుండె, మెదడు,లివర్,కిడ్నీ,కళ్ళు, ముక్కు,చెవి,నరాల సంబంధిత వ్యాధులు,రొమ్ము గడ్డలు,చీము గడ్డలు,హెర్నియా,సెల్యులైటిస్,హైడ్రోసీల్, పిత్తాశయం,ఫిస్టులా,పైల్స్, ఫిషర్,కొవ్వు గడ్డలు,గరసెంచి సంబంధిత వ్యాధులు,చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులతో పాటు శరీరంలోని అన్ని అవయవాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆపరేషన్ చేయించుకునే రోగులకు ఉచిత భోజన వసతులు కూడా కల్పించనున్నట్లు తెలిపారు.వ్యాధి తీవ్రతను బట్టి రోగులను రెండు నుంచి మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి మెరుగైన చికిత్సఅందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలనుకునే వారు తప్పనిసరిగాఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్,3 కలర్ ఫోటోలు,రేషన్ కార్డ్ కలర్ జిరాక్స్ తీసుకు రావాలని నిర్వాహకులు సూచించారు.మరిన్ని వివరాల కోసం 9652664118 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ధన్వాడలో చిన్న కాళేశ్వరం

# భూసేకరణపై గ్రామ సభ



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని ఆదివారంపేట సిస్టర్న్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీలు, మైనర్ల తవ్వకానికి భూసేకరణ చేపట్టే నేపథ్యంలో కాటారం మండలంలోని ధన్వాడ క్లస్టర్ పరిధిలోని ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, మండల గిర్దావర్, మండల సర్వేయర్, సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే చిన్ని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతులు హాజరయ్యారు.ఈ సందరరేగా భూసేకరణ ప్రక్రియ,నష్టపరిహారం చెల్లింపు విధానం, ప్రభుత్వ నిబంధనలపై రైతులకు అధికారులు వివరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షులుగా కొలిపాక సాగర్**



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో అధ్యక్షులుగా కొలిపాక సాగర్,ఉపాధ్యక్షులుగా నర్ల గోపాల్ యాదవ్,నలువాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్, కోశాధికారిగా రేచవేణి ఓదెలు ఎన్నికయ్యారు.అలాగే సంఘ కార్యవర్గ సభ్యులుగా మొహమ్మద్ అలీ,రావుల గోపీ,పెరుక రాజేందర్,జక్కుల రాజేశం,తౌట్ తిరుపతి,గణబోయిన మల్లికార్జున్లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారం,సంఘ అభివృద్ధి కోసం సమిష్టిగా క ృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు గుమస్తా సంఘ సభ్యులు

## ఘనంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



**మేడిపల్లి : వాస్తవం**

బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పుట్టినరోజు సందరరేగా నగర పరిధిలోని శ్రద్ధ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నందు మైనార్టీ సోదరులు మహమ్మద్ యాకూబ్,సమి,అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది చిన్నారులకు అన్నదాన వితరణ చేపట్టారు.ఈ సందరరేగా చిన్నారులు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.సమాజ సేవే లక్ష్యంగా తన పుట్టినరోజు సందర్బంగా మైనార్టీ సోదరులు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అలాగే అందుకు సహకరించిన శ్రద్ధ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులకు తోటకూర అజయ్ యాదవ్ క ృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్



వాస్తవం : జగదేవపూర్

గ్రామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం జగదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోఉన్న జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, ప్రైమరిస్కూల్,ప్రభుత్వ ఆసుపత్రి, పశువుల హాస్పిటల్ ను మేజర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు.అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్, ప్రైమ రిస్కూల్లో విద్యార్థులకు సంబంధించిన పలుసమస్యల గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలు సుకున్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లల బాగోవులు ఎలా ఉన్నాయని పిల్లలకి టిఫిన్లతో భోజనాలు సదుపాయాలు సరిగా వేణు ప్రకారం టైమ్ కు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకుఏమైనా సమస్యలు ఉంటే తమ దిష్టికి తీసుకురావాలని వాటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఉపాధ్యాయులతో మాట్లాడి,విద్యార్థుల హాజరు,సౌకర్యాలు, ప్రభుత్వం అందించే సౌకర్యాల అమలును పరిశీలించి నాణ్యమైన విద్యను అందించడంపై సూచనలు చేశారు,విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించాలని మిమ్మల్ని కన్నతల్లి దండ్రుల పేరు ప్రతిష్టలు నిలపాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని తెలుసుకున్నారు,హాస్పిటల్కి వచ్చే పేషెంట్లకు ఇబ్బంది లేకుండా చూడాలని డాక్టర్ను కోరారు.ఆస్పత్రి నీ పర్యవేక్షించి,సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు,అవసరమైన సదుపాయాల కల్ప నపై ద ృష్టి సారించాలని ఆయన అన్నారు,అలాగే పశువుల దవాఖాన ను పరిశీలించారు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్,అరుణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అదునాతన సాంకేతిక

# రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు నిర్మాణానికి శ్రీకారం



**పనులు పూర్తి చేసి ప్రారంభించాలి**

**కక్షిదారులకు, న్యాయవాదులకు సౌకర్యాలు కల్పించాలి**

వాస్తవం : సిరిసిల్ల

1977 సంవత్సరంలో సిరిసిల్ల కోర్టు ప్రాంగణంలో నిర్మించినటువంటి అప్పటి మున్సిఫ మెజిస్ట్రేట్ కోర్టు బిల్డింగ్ను హైకోర్టు న్యాయమూర్తి ప్రారంభించారు.నాటి నుండి నేటి వరకు దాదాపు 50 సంవత్సరాల పాటు ఆ యొక్క పాత బిల్డింగ్ లో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు నిర్వహించారు.ఇప్పుడు 81 కోట్ల రూపాయలతో అధునాతనమైన నూతన సాంకేతికతతో జిల్లా కోర్టు భవనముల సముదాయము మంజూరు కాబడినందున ఈ బిల్డింగ్ ను కూల్చారు.రెండు సంవత్సరాల లోపల నూతన భవన నిర్మాణము అందుబాటులోకి వచ్చి అట్టి నూతన భవనంలో 12 కోర్టులు న్యాయవాదులకు వెయిటింగ్ హాళ్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు ప్రత్యేకమైన సదుపాయాలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం లో అన్ని కోర్టులలో అత్యాధునిక సదుపాయంతోటి ఆఫీసర్ ఛాంబర్ లు అన్ని కలిపి రెండు సంవత్సర లోపట అందుబాటులోకి రానున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు తెలిపారు .పాత భవనంలో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేసినంటి వారు కొంతమంది చనిపోగా చాలామంది ఇప్పటికీ ఆ యొక్క పాత భవనమును జ్ఞాపకం చేసుకుంటూ కొత్త భవనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందని న్యాయవాదులు చర్చించుకుంటున్నారు ఈ రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పాటు కాగానే ఇక్కడికి జిల్లా కోర్టు కూడా రావడం జరిగింది.నేడు మూడు జిల్లా కోర్టులు మూడు మెజిస్ట్రేట్ కోర్టులు ఒక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలు అన్నియు ఇప్పుడు పాత భవనంలో కొద్దిగా ఇబ్బందిగా ఉన్నది. అందువలన ఈ యొక్క నూతన భవనం అందుబాటులోకి వస్తే కక్షిదారులకు న్యాయవాదులకు, న్యాయమూర్తులకు ఎంతో సులభతరంగా సౌలభ్యంగా ఉంటుందని జూపల్లి శ్రీనివాస్ రావు తెలిపు.ఈ సంవత్సరంలో ఈ పాతభవనము కూల్చడం జరిగినది ఈ యొక్క సంవత్సరం 2025వ సంవత్సరంలో మా పాత భవనం పోయిందిని న్యాయవాదులు చర్చిస్తున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో స్పార్క్ హాస్పిటల్ 2026 క్యాలెండర్ విడుదల




మేడిపల్లి : వాస్తవం

ఉప్పల్ డీపో సమీపంలోని స్పార్క్ హాస్పిటల్ యాజమాన్యం, నూతన సంవత్సర సందర్భంగా 2026 సంవత్సర క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించింది. ఈ క్యాలెండర్లో హాస్పిటల్ సేవలు, ఆరోగ్య చిట్కాలు ఉన్నాయి.హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వై.మహేశ్ రెడ్డి మాట్లాడుతూ,"2026లో అందరూ ఆకాంక్షించిన ట్లు,అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటు న్నాము" అని శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ఆర్. శ్రీను, డైరెక్టర్లు ఎమ్. రామ్ రెడ్డి, డాక్టర్ బి. శ్రీనివాస్,డాక్టర్ ఎమ్. రాఘునందన్ రెడ్డి,డాక్టర్ జె.రవి,డాక్టర్ ఎస్. ఊమా మహేశ్వరి తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

### చెంగిచెర్ల రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు

## సింగిరెడ్డి పద్మారెడ్డికి ఆహ్వానం



మేడిపల్లి : వాస్తవం

చెంగిచెర్ల రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డిని చెంగిచెర్ల రెడ్డి సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు.జనవరి 4వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యా జ్యోతి హై స్కూల్ చెంగిచెర్లలో క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని ఆ కార్యక్రమంలో పాల్గొనాలని సింగిరెడ్డి పద్మారెడ్డిని ఆహ్వానించారు.








# గురుకుల జూనియర్ అసిస్టెంట్ కుటుంబాన్ని పరామర్శించిన సిబ్బంది

వాస్తవం : కాటారం

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కాటారంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన జక్కు వీరయ్య కుటుంబాన్ని ఆయన స్వగ్రామం గూడూరులో గురుకుల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పరామర్శించారు.ఈ సందరరేగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా కాటారం గురుకులంలో సేవలందించిన జక్కు వీరయ్య, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి సహాయం చేసేవారని గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ తెలిపారు. ఆయన మ ృతి గురుకుల సిబ్బందికి తీరని లోటని అన్నారు.ఈ సందరరేగా గురుకులం ఉద్యోగులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో కాటారం గురుకులం ప్రిన్సిపాల్ మాధవి,మాజీ ప్రిన్సిపాల్ రాజేందర్,వైస్ ప్రిన్సిపాళ్లు కల్పన, బలరాం,రజినీకాంత్,పార్ట్టైమ్ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజు,పీ.ఈ.టి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,కృష?మాచారి,సంతోష్,గోపాలకృష నరసింహ, ఎస్.రాజు,కోచ్ వెంకటేష్,రాజయ్య,నాన్ టీచింగ్ సిబ్బంది పెండ్యాల సత్యనారాయణ,అల్లం మల్లయ్య, హట్కర్




రాజు, ఖమ్మం నాగయ్య, బాపూజీ పాల్గొన్నారు.

# ఓటమి జీర్ణించుకోలేక గ్రామ పంచాయతీ ఫర్నిచర్ ధ్వంసం

**నర్సారెడ్డి పుట్టినరోజు వేడుక రోజు కాంగ్రెస్ దౌర్జన్యం**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో గురువారం నాడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా లకుడారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుకలకు వెళ్లి లకుడారం గ్రామ పంచాయతీ వద్ద వేడుకలను చేయడానికి గ్రామ పంచాయతీ ఫర్నిచర్‌ను బయట పడవేసిన దీనిని గమనించిన సర్పంచ్ భర్త,వార్డ్ మెంబర్లు నిలదీయడంతో వారితో వాగ్వాదం దిగి దాడి చేయడానికి ప్రయత్నించారు అన్నారు. శుక్రవారం నాడు లకుడారం సర్పంచ్ శిల్పా నర్సింలు పాలకవర్గంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా శిల్పా నర్సింలు సర్పంచ్‌గా గెలవడంతో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తూ, వార్డు మెంబర్‌లకు ఫోన్లు చేస్తూ బెదిరిస్తున్నారన్నారు. మ గెలుపుకు సహకరించిన వారం దరిపై కేసులు పెట్టి వేధిస్తున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా రెండు సంవత్సరాలు అధికారంలో ఉంటుంది మిమ్మల్ని గ్రామపంచాయతీలో అడుగుపెట్టనీయం మీరు గెలిచిన గెలవనట్టే అంటూ రాత్రి గ్రామ పంచాయతీ ఫర్నిచర్ ను గ్రామపంచాయతీ ముందు ఎత్తి పడేశారు. గ్రామ ప్రజలందరూ మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపిస్తేగెలిచిన మరుసటి రోజు నుండే కాంగ్రెస్ నాయకులు ఒకరు కాకపోతే మరొకరు ఏదో రకంగా ఇబ్బందులకు గురిచేస్తూ తమతో గొడవలకు దిగుతున్నారు. అధికార మదంతో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్న వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంది మమ్మల్ని ఎవడు ఏమి చేయలేడు అంటూ రేచ్చిపోతున్నారని అన్నారు.పోలీసులు,అధికారులు ఇప్పటికైనా వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోసెస్ డైరెక్టర్ వరస కృష్ణ హరి జిల్లా.రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సంక్రాంతి కి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ సెస్ డైరెక్టర్ వరస కృష్ణ హరి.జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడుగుండారపు కృష్ణారెడ్డి చేతులమీదుగా.ఎల్లారెడ్డిపేట మండలం సెస్ కార్యాలయంలో ఆవిష్కరించారు..ఈ సారి జనవరి 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు మాద ఉదయ్ కుమార్, క్లబ్ అధ్యక్షులు ఎం.డి ఆసిఫ్, సభ్యులు ముద్రకోల దేవరాజు,ఎం.డి అఫ్రోజ్,ఎం.డిఅస్లాం, మామిండ్ల సాయిభాను,కొడిమ్యాల సాయిరాం,ఎర్రవెల్లి వంశీ చారి,ఎం.డి ఇమ్రాన్,ఎం.డి సమీర్, ముద్దుల నవీన్,కొత్త అరుణ్, మంగురపు వెంకటేష్, పారిపెల్లి భాస్కర్ పాల్గొన్నారు.

# సిఐ రవికుమార్‌ను కలిసిన సర్పంచ్‌లు

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సిఐ రవికుమార్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల శివారెడ్డి, సర్పంచ్ నక్కీర్త గోపాల్, సర్పంచ్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, సర్పంచ్ సులోచన మల్లేశం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గజ్వేల్ సిఐ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.



# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

**కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి**

**దిశానిర్దేశం చేసిన బీఆర్ఎస్**

**పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

వాస్తవం : గోదావరిఖని



రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి...కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పరిపాలనాను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రామగుండం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురాలని,గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం 8 కాలనిలో బీ.ఆర్.ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలకు రెండేళ్ల రేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.అమలు కానీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్ళ గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.రామగుండంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను చీల్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. ఈనెల 10వ తేదీన మరొకసారి సమావేశమై ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ముందుకు వెళ్లే విధానాలపై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ రెండేళ్లుగా సాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడాలన్నారు.అధికార బలం, ధన బలంతో ఓట్లను కొనేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల పనిచేసి రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగిరేల కష్టపడి పనిచేయాలన్నారు. వారి వైఫల్యాలే మన విజయానికి బాట వేస్తాయని భరోసాగా చెప్పారు. 8 వ కాలనీ బీ.ఆర్.ఎస్ పార్టీపట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతనా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, కొంద్ర స్టాలిన్ గౌడ్, బాదే అంజలి దేవి,నాయకులు పులి రాకేష్,గూడెల్లి రామచందర్,నారాయణదాసు మారుతి ముత్యాల గౌడ్,కుమార్ నాయక్,ముక్కెర మొగిలి,దాసరి రాజమౌళి,బాలరాజు,సుజాత, స్వరూప, రోజా,రవి తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

**ప్రజల్లోకి వేగంగా విస్తరిస్తున్న రాజ్యాధికార పార్టీ**

**100 రోజుల్లోనే బలమైన పునాది**

**ఉమ్మడి మెదక్‌లో ప్రజల మద్దతు పెరుగుతోంది**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ...పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తైనప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు 8 మంది సర్పంచులు, పలువురు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు.ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో,ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్,అజిజ్ పాషా,మల్కి సంపత్ కుమార్,పరశురాం,మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు,పోచయ్య,రాములు,కిషన్, వెంకటేష్,సురేందర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన

**ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాయకులు**

**వాస్తవం : మనోహరాబాద్**





మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్,నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు నాయకులుగా కాకుండా సేవకులుగా ప్రజల వద్దకే వెళ్లి పాలన సాగిస్తున్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు ఇంటింటికి వెళ్లి గ్రామస్తులను కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుంటున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం గ్రామంలోని మసీదులో మైనారిటీ సోదరులను కలిసి మౌలిక వసతులు,సంక్షేమ పథకాల అమలు, రోజువారి అవసరాలకు సంబంధించిన సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ,సాధ్యమైన పరిష్కారాల కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి పారదర్శకంగా పాలన అందించడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలను స్వయంగా వింటున్న సర్పంచ్,ఉప సర్పంచ్ ల విధానంపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ,ఇది గ్రామ అభివృద్ధికి మంచి ఆరంభమని అభిప్రాయపడుతున్నారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దూరి నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లకు మైనారిటీ సోదరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇర్ఫాన్,ఆరిఫ్ ఖాన్,నాయకులు రంగాచారి,మైనారిటీ నాయకులు దూదేకుల గులాంసదర్,అన్వర్,సయ్యద్,ఉమర్,అలీ,మోయిన్,సహీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల తనిఖీ



**వాస్తవం : కోనరావుపేట** : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత కోనరావుపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్,చెకప్‌ల ఆన్ లైన్లోలో నమోదు,సాధారణ ప్రసవాలపై ప్రభుత్వ ఆసుపత్రులలోప్రోత్సహించడం తోపాటు కేంద్ర ఆరోగ్య పథకాల ఎన్ సి డి,టీబీ వ్యాధి ఇతర ఆరోగ్య కార్యక్రమాల ఆన్ లైన్ నమోదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ సురేష్ లతో సమీక్షించి,లక్ష్యాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాలచంద్రం పాల్గొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లనుతనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఒ డాక్టర్ నాగేంద్ర బాబు, డిప్యూటీ డెమో రాజకుమార్ పాల్గొన్నారు.

**నియోజకవర్గ ముగ్గుల పోటీలను నిర్వహించబోతున్న**

## కన్నారం గ్రామ సర్పంచి జన్నె రవీందర్

**వాస్తవం : అక్కన్నపేట**



ప్రతినిధిసిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీ నిర్వహించబోతున్న పోటీలకు ఎంపిక కొరకు కన్నారం గ్రామం నుంచి 03-1-2026 గ్రామస్థాయి సెలక్షన్ కమిటీని నిర్వహించడం జరుగుతుంది.గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో ఎంపికైన యువతులను నియోజకవర్గ స్థాయిలో పాల్గొనడానికి తోడ్పడడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని కోరడం జరుగుతుంది.ఇందులో గ్రామ సర్పంచ్ జన్నే రవీందర్ ,ఉపసర్పంచి,చెప్యాల బుచ్చమ్మ. రుద్రారపు నవీన్, వార్డ్ నెంబర్ పాల్గొనడం జరిగింది.

**ఎల్లారెడ్డిపేట మండలంలో**

## 26 గ్రామ పంచాయతీ సర్పంచులకు సన్మానం

**మార్కెట్ కమిటీ ఛైర్మన్ షేక్ సబేర బేగం గౌస్**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో బొప్పాపుర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానం చేసిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ షేక్ సబేర బేగం గౌస్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ వైస్ ఛైర్మన్, ఏఎంసీ డైరెక్టర్లు,గ్రామ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, రవి గుప్తా గామమ, మేడిపల్లి దేవానందం షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలరాజుపల్లి ఉపసర్పంచ్‌కి సన్మానం



**వాస్తవం : పెద్దపల్లి ఆర్సీ**

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామపంచాయతీ నూతన ఉపసర్పంచ్‌గా ఎన్నికైన కోరుకంటి హరికిషన్ ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి అఖిల్ శర్మ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడువల తిరుపతి, ఆర్.ఎం.పి డాక్టర్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతి గర్వపడేలా గ్రామాలను అభివృద్ధి చేయాలి




## నూతన సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎమ్మార్పీఎస్ దిశానిర్దేశం

వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఘన సన్మాన కార్యక్రమం,గ్రామ స్వరాజ్య స్థాపనలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుషెగం భూమయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వేదికగా, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమయ్య మాదిగ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతికి గర్వకారణం స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన మాదిగ సామాజిక వర్గ ప్రతినిధులనుగౌరవించుకోవడం మన జాతికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. అండగా ఎమ్మార్పీఎస్ గ్రామాల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి, జాతి అభివృద్ధికి కృషి చేసే ప్రజాప్రతినిధులకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా వ్యాప్త కార్యక్రమాలు ఇదే రీతిలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోగెలుపొందిన మాదిగ బిడ్డలను సాదరంగా గౌరవిస్తామని ఆయన ప్రకటించారు. సన్మానం పొందిన వారు ఈ కార్యక్రమంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు సూర్యవంశం ప్రకాష్, లోకండే ఆకాష్, నక్కేవార్ దత్తు, తేజశ్రీ, ఈభత్వార్ తుకారం (సర్పంచులు), అఖిల్, విజయ్, మల్కయ్య, సంధ్యారాణి (ఉప సర్పంచులు) మరియు రాజు, యాదవ్, తుకారాం, విజయ్ (వార్డు మెంబర్లు)లను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారుపాల్గొన్న నాయకులు. అభిమానులుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి విజయ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భుజంగ్, అశోక్, వెండి యాదరావు, నియోజకవర్గ ఇంచార్జ్, మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్, జుక్కల్ మండల అధ్యక్షులు మారుతి, పెద్ద కొడప్ గల్ మండల అధ్యక్షులు రవీందర్ మరియు బోడికే హన్మంత్, చందు,రాజేశ్వర్, బలరాం, యాదవ్, కొడిచిర్ మైత్రి .యదు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో కార్గో సేవలు పున: ప్రారంభం

## రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ బస్టాండ్‌లో కార్గో మేనేజర్ వెంకటనారాయణ ఆదేశానుసారం శుక్రవారం రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు కార్గో సేవలు పున' ప్రారంభంచేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెంకటనారాయణ కార్గో మేనేజర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ లో కార్గో ను పున' ప్రారంభించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్గో సేవలు వినియోగించుకోవాలని కోరారు,ఈ సేవలు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర,కర్ణాటక రాష్టాలలో మా సేవలు మీ యొక్క వస్తువులను తక్కువ రేట్లతో,వేగంగా భద్రంగా పంపించుటకు కార్గో సర్వీస్ సిద్ధం గా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.



ఈ కార్యక్రమం లో హుజురాబాద్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి, ఏజెంట్ తాజిరా బేగం,సురేష్, సన్నీ, పాషా, అజాస్ తదితరులు పాల్గొన్నారు, వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి :9154298559,ఏజెంట్ తజేరా బేగం: 8340972015.సంప్రదించగలరు.

## పదవీ విరమణ పొందుతున్న హోంగార్డ్ మధుకి ఆత్మీయ వీడ్కోలు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 31 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎన్ మధును శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి శాలువలతో ఆత్మీయ విడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన మీ సేవలు మరువమని, పదవి విరమణ చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఎలాంటి సమస్య వచ్చిన తమని సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ యాదగిరి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్టును సరి చేయాలి



కమిషనర్‌కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

వాస్తవం: హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోరానున్న మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున గురువారం ఓటరు లిస్టు కార్యాలయంలో విడుదల చేశారు. శుక్రవారం బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు,బీజేపీ నాయకులతో కలిసి పట్టణంలోని 20 వార్డులకు సంబంధించిన ఓటరు లిస్టును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఓటర్ లిస్టులో చనిపోయినా వారి ఓట్లు,వివాహం అయి,వెళ్లిపోయిన వారి ఓట్లు,డబుల్ బెడ్ రూంలో నివసిస్తున్న వారి ఓట్లు, యాదవిధిగా పాత వార్డులోనే ఉన్నాయని తెలిపారు. కొత్త కాలనీలో నివసిస్తున్న వారి ఓట్లు ఎక్కడ చేర్చారో,తెలియజేయాలన్నారు. 20 వార్డులలో ఒక్క వార్డులో ఎక్కువగా 1094, ఇంకో వార్డులో తక్కువగా 800 ఓట్లు ఉన్నాయని అన్నారు. ఈ రకంగా ఓటరు లిస్టు మొత్తం తప్పుల తడకగా ఉందని సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ నాయకులతో కలిసి హుస్నాబాద్ మునిసిపల్ కమీషనర్ మల్లికార్జునకి వినతిపత్రం అందజేశారు. వెంటనే తప్పుల తడకగా ఉన్న ఓటరు లిస్టును సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి,బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్,పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వెల్దండి సంతోష్,పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్,కాదాసు నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో,రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి

వాస్తవం : రామగిరి



గ్రామపంచాయతీల్లో,రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి అని ఎమ్మార్వో పి.సుమన్,ఎంపీడీవో బద్రి శైలజారాణి లకు రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ పాటించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని అన్నారు.

# ఎన్నికల సన్నాహక సమావేశం

### మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపి

వాస్తవం : వేములవాడ



వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.పట్టణంలోని పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ ....రాజన్న క్షేత్రం వేములవాడ మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నేత ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ... కార్యకర్తలు అందరు కలిసి కట్టుగా పనిచేసే మున్సిపల్ జెండా ఎగరవేయడానికి దోహదపడాలని కోరారు. బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చెన్నమనేని వికాస్ రావు మాట్లాడుతూ...ముందు కంటే బీజేపీ ఇప్పుదు బలంగా ఉంది. మన పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం మహేష్, సిరికొండ శ్రీనివాస్,కృష్ణస్వామి,సంటి మహేష్, రేగుల రాజ్ కుమార్,రాధిక,వివేక్,రేగుల సంతోష్,వెంకన్న, రేణికింది అశోక్, గడ్డమీద శ్రీను,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

వాస్తవం : హుస్నాబాద్



హుస్నాబాద్ పట్టణంలోని నేడు ఉదయం అని వేటి మండపం నందు అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమ పూజ చండీ హోమం మహా నివేదన మంత్ర పుష్పం వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ మహా అన్నదానం నిర్వహిస్తామని అదే విధంగా శనివారం పౌర్ణమి రోజు కావడం వల్ల ఏలినాటి శని అర్ధాష్టమ శని ఉన్నవారు కూడా పాల్గొని శని దేవుని యొక్క అనుగ్రహం కూడా పొందవచ్చు అని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాదాయ ధర్మదాయ శాఖ దేవాలయం కమిటీ శుక్రవారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.శ్రీ అమ్మవారి సేవలో సిద్దిపేట జిల్లా పి.కిషన్ రావు పాల్గొంటారు.

## భక్తులకు ఉచిత వైద్య చికిత్సలు



వాస్తవం : వేములవాడ

వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో పాటు మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులుఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్నిప్రారంభించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలవనుంది.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎగుమామిడి గంగా రెడ్డి,దారం గంగా రాజిరెడ్డి ల కుటుంబాలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దారం బాల్ రెడ్డి,గసికంటి కిషన్,నేతికుంట రాజు,కనగర్తి సత్తయ్య,పుల్లూరి రాజు,గసికంటి పర్శ రాములు,బొడిగె అనిల్ గౌడ్,దేవరాజుపాల్గొన్నారు.

# సెక్యూరిటీ పేరిట దందా...లక్షల్లో దోపిడీ

### ప్రభుత్వ ఖజానాకు చిల్లు ..జాడలేని ఎంజీఎం అధికారులు .. ఎంజీఎంలో అవినీతి పరాకాష్ట

వరంగల్ ప్రతినిధి : వాస్తవం




నమ్మితే నట్టేట ముంచడానికి రెడీగా ఉంటారు కొందరు. వందలు వేలు కాదు లక్షల్లోనే సంపాదిస్తూ కాంట్రాక్టర్ను గుల్ల చేస్తున్నాడు. దీనితో ప్రభుత్వ ఖజానాకు కూడా చిల్లు పడుతోంది. పాలన వ్యవహారాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆస్పత్రిని గాడిలో పెట్టాల్సిన ఉన్నతాధికారులు ఉండి కూడా కనిపించని పరిస్థితి అవినీతి, అక్రమాలకు పాల్పడే వారికి అవకాశంగా మారిపోయింది. ఇదంతా ఎక్కడో కాదు ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కయిన వరంగల్‌లోని మహాత్మా గాంధీ స్మారక ఆస్పత్రిలో చోటుచేసుకున్న దందా వివరాల్లోకి వెళ్తే... కృష్ణ కన్‌స్ట్రక్షన్స్ఏజెన్సీ సంస్థకు ఎంజీఎం ఆస్పత్రిలో సెక్యూరిటీ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. గతంలో నిర్వహించిన టెండర్లలో ఆ సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది.ఆస్పత్రిలో షిఫ్టుల వారిగా సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఒక్కో షిఫ్టుకు 215 మంది డ్యూటీలో ఉండాలి. ఈ విధంగా మూడు షిఫ్టుల్లో 650 మంది సెక్యూరిటీ గార్డులు పనిచేయాల్సి ఉంటుంది.అయితే షిఫ్టుకు వందలోపే సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు పరిశీలనలో తేలినట్లు ఆస్పత్రి వర్గాలు ఆరోపించాయి. అంటే మిగిలిన 2 వందలకు పైగా సెక్యూరిటీ సిబ్బంది ఎక్కడికి పోయినట్టు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అడిగితే ఎవరు కూడా చెప్పరు.డ్యూటీ రోస్టర్‌లో మాత్రం అందరూ పనిచేస్తున్నట్లు నమోదయి ఉంటుంది. ఆస్పత్రిలో ఒక్కో సెక్యూరిటీ గార్డుకు ప్రతినెల రూ.10 వేలు జీతం ఇస్తున్నారు. ఈలెక్కన రెండు లక్షల పైచిలుకు జీతం డబ్బులు సదరు ఇంఛార్జీ జేబుల్లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది.ఇలా ప్రతినెలా డబ్బంతా 'కృష్ణా'ర్పణం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నుంచి అందిన అంత వసూళ్ళు చేస్తూ దర్జా వెలగబెడుతున్నారు. కృష్ణ కన్స్ ట్రక్షన్స్ ఏజెన్సీ సంస్థకు సెక్యూరిటీ, ఔట్ సోర్సింగ్ బాధ్యతలు అప్పగించడంతో నిర్వాహకులదే ఇష్టారాజ్యంగా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలావుంటే ఉద్యోగుల సెలవు దినాలకు ఒక రోజు వేతనం మినహాయించడం తోపాటు ప్రతీనెల సెక్యూరిటీ గార్డు ఇంచార్జ్‌కి వెయ్యి రూపాయిలు ఇవ్వాలట ఎందుకని అడిగితే కాంట్రాక్టర్ సార్‌కు ఇవ్వాలని సదరు ఇంఛార్జీ చెబుతారట. ఇంత జరుగుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా కాంట్రాక్టర్‌కు మాత్రం ప్రతినెలా లక్షల్లో బిల్లులు చెల్లిస్తున్నారు. కాంట్రాక్టు పేరుతో ప్రభుత్వ ఖజానాకు 'చిల్లు' పడినా పలువురు కాంట్రాక్టర్లు ధనార్జన సాగిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయని ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి.

# కొండాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పశువైద్యాధికారులు డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ సాహితీ లుమాట్లాడుతూ....పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, సరైన సమయంలో చికిత్స అందించడం వల్ల పాడి దిగుబడి పెరుగుతుందని సూచించారు.ఈ శిబిరంలో సుమారు 50 గేదెలు, 10 ఆవులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, వ్యాధి లక్షణాలు ఉన్న పశువులకు అవసరమైన చికిత్స అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి- ప్రశాంత్, ఉపసర్పంచ్ రాజిరెడ్డి పాల్గొని ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ రాములు, గోపాలమిత్రులు దినేష్, శ్రీకాంత్, పశువైద్య సిబ్బంది కనుకలక్ష్మి, తిరుపతిరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం ప్రతిఒక్కరు పాటుపడాలి

## డాక్టర్ దయ అరుణ



వాస్తవం : ధర్మారం

పెద్దపల్లి జిల్లాధర్మారం మండలంలోని శుక్రవారం రోజున బొమ్మరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు, మహిళా హక్కులు,ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం,మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను తెలియజేయడం జరిగింది.అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,బాల్య వివాహా నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించడం జరిగింది. అలాగే అంగన్వాడీ సెంటర్ – 2లో అక్షరాభ్యాసం అన్నప్రాసన్నం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధార రాజు కుమార్,పంచాయతీ సెక్రటరీ అజ్మీరా నందులాల్ నాయక్,అంగన్వాడీ టీచర్లు బుచ్చమ్మ, కవిత,ఏ ఎన్ ఎం డి.అరుంధతి,ఆశాలు కళావతి,స్వప్న, వార్డు మెంబర్లు తిరుపతి,లక్ష్మి గర్భిణీ స్త్రీలు, బాలింతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు

# 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు




భద్రాద్రి కొత్త గూడెం : వాస్తవం

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో విద్యార్థుల భద్రతే లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్లకు పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యామ్ శుక్రవారం 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.విద్యార్థులకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'పై అవగాహన..తనిఖీల అనంతరం ఎస్ఐ స్వప్న పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ,వారికి 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' (మంచి స్పర్శ – చెడు స్పర్శ) గురించి వివరంగా వివరించారు...ఎస్ఐ స్వప్న విద్యార్థులకు ఇచ్చిన సూచనలు:ఎవరైనాఅపరిచిత వ్యక్తులుమిమ్మల్నిఅసభ్యంగా .తాకినప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలి.అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదు.ఏదైనా ఆపద కలిగితే వెంటనే డియల్ 100'కు సమాచారం ఇవ్వాలి.విద్యార్థుల భద్రత విషయంలో అటు పాఠశాల యాజమాన్యం, ఇటు తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

## ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేసిన అడ్వకేట్ కిరణ్ గౌడ్



మేడిపల్లి : వాస్తవం :

నూతన సంవత్సరం సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్‌ని జిహెచ్ఎంసి సర్కిల్ బోడుప్పల్ బిజెపి సీనియర్ నాయకులు అడ్వకేట్ బజార్ కిరణ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగించాలి




వాస్తవం : చిగురుమామిడి

మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల నాయకులు చిగురుమామిడి ఎస్ఐ డి పృథ్వీధర్ గౌడ్ ను కోరారు.ఇటీవల కాలంలో బదిలీపై చిగురుమామిడికి వచ్చిన ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బోయిని వంశీ కృష్ణ,టిఆర్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి,యువ నాయకులు ఏదెల్లి బాబు,మ్యాకల సురేష్,బోయిని భాను,చేతన్,బండారి రాహుల్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదలు,మత్తు పదార్థాలతో వాటిల్లే నష్టాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## మండల పరిషత్ పాఠశాలను

# సందర్శించిన సర్పంచ్

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



వాస్తవం: చందుర్తి

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ మొకన పెల్లి దేవరాజు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ...గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం మొదటి సారిగా గ్రామ పాఠశాలను సందర్శించి 4వ తరగతి విద్యార్థులకు పేపర్ ప్యాడ్ పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి అవసరం వచ్చిన నేరుగా తనని సంప్రదించాలని కోరారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత,ఉగిలే (పెద్దోళ్ల) శ్రీనివాస్,డాక్టర్ కరీం,నాగుల రవి,భైరగోని గోపి,కంబోజి తిరుపతి, కోమటి రెడ్డి శ్రీను,నాగిరెడ్డి,సత్తి రెడ్డి,పరమేష్, పోవారి గణేష్,బాణాల లక్ష్మ రెడ్డి,పోవారిమహేష్,కొమురయ్య, లక్ష్మి రాజం,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ ఔదార్యం



వాస్తవం : తంగళ్ళపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేటిక ఎల్లయ్య దినకర్మ కార్యక్రమం ఆదివారం ఈ సందర్భంగా మాన వతా దృక్పథంతో కేటిక ఎల్లయ్య కుటుంబానికి ఇందిరమ్మ కాలనీ మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం 50 కిలోల బియ్యం అందజేశారు.కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇందిరమ్మ కాలనీ మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డ్ సభ్యులు కలకుంట్ల రోజా నాగేశ్వరరావు,కమలాకర్ తిరుపతి కిషన్ వేముల వెంకటేశం మామిడాల రాజు నాగరాజు పోకల శీను మిల్లర్ శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యుడు డాక్టర్ మహేందర్ కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి



మొక్కలు తొలగించి, డ్రైనేజీలో ఉన్న చెత్తచెదారాన్ని శుభ్రపరచి బ్లీచింగ్‌తో శానిటైజేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, హెల్త్ సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోతులు,వీధి కుక్కల దాడులతో ఆందోళన

తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలంలోని 27 గ్రామపంచాయతీల్లో కోతులు, వీధి కుక్కల దాడులు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. గత రెండేళ్లుగా ఈ దాడుల్లో పలువురు గాయాల పాలవ్వగా, కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు మండలవ్యాప్తంగా చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోతులు ఇళ్లపైకి ఎక్కి దాడులు చేయడం,మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలపై అకస్మాత్తుగా మీద పడి కొరికే ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. మరోవైపు వీధి కుక్కల దాడులతో గ్రామస్తులు భయాందోళనల మధ్య జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై ఫారెస్ట్ శాఖ అధికారులు గానీ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు గానీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు కూడా ఈ



అంశంపై స్పందిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు. గ్రామాల నుంచి కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాల్లో వదిలివేయాలని, ప్రమాదకరంగా మారిన వీధి కుక్కలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇది రాజకీయ అంశం కాదని, ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యవసర సమస్య అని వారు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ శాఖ అధికారులు,నూతనంగా ఏర్పడిన పాలకవర్గం స్పందించి కోతులు, వీధి కుక్కలను నియంత్రించే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

వాస్తవం : జూబ్లీహిల్స్

మామూలుగా మనం రహదారులలోని నాలుగు రోడ్ల జంక్షన్‌లలో మార్కెటింగ్ వ్యాపారం చేసేవాళ్ళు, వివిధ ఉత్పత్తుల అమ్మకదారులు, ఈమధ్య రియల్ ఎస్టేట్ కు సంబంధించిన పాంప్లెట్లు పట్టుకొని సిగ్నల్ పడగానే ఆగి ఉన్న వాహనాల దారుల వద్దకు వెళ్లి వారి వ్యాపారం గురించి వివరించి అమ్మక విక్రయాలు చేసేవారు చాలా మంది ఉన్నారు. ఈ విధానానికి విరుద్ధంగా ఎవరైతే మద్యం మత్తులో వాహనాన్ని నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ట్రాఫిక్ పోలీసులకు చిక్కి కోర్టుకు వెళ్లి చలానా కట్టిన వారికి వారిలో పరివర్తన,వారితోపాటు ఎదుటివారికి కూడా ఇటువంటి పొరపాటు ఎవరు చేయవద్దని సందేశంని కలిగిస్తూ అమీర్పేట్ మైత్రివనం క్రాస్ రోడ్‌లో ఎస్సార్ నగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ నర్సింగ్ రావు పర్యవేక్షణలో నాంపల్లి కోర్టు నియమ నిబంధనల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన మద్యం వాహనదారుల చే




తాగి వాహన నడపొద్దు అన్న సందేశాన్ని ఇస్తున్న ప్లకార్డ్ పట్టుకొని ట్రాఫిక్ సిగ్నల్ పడినప్పుడల్లా వాహనాలకు కనపడే విధంగా చూపిస్తూ సమాజానికి సందేశాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మమత తన పై అధికారులు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా శుక్రవారం రోజు మొత్తం ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో తన వంతు పాత్ర పోషించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం



# అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పాల్గొని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బండారి మంగ,3వ వార్డు సభ్యురాలు గోనపల్లి లావణ్య వెంకటేశం,5వ వార్డు సభ్యుడు బట్టి క్రాంతి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్వయంబుగా వెలిసిన సమ్మక్క- సారలమ్మ

# గద్దెల నిర్మాణానికి భూమిపూజ

చేసిన స్థానిక సర్పంచ్
మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్



వాస్తవం : రామడుగు

మండలంలోని కొరటపెల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ వెలిసినట్లు ఆనవాళ్ళు కన్పించగా మేడారం కోయ పూజారులచే ఈరోజు స్థానిక సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అమ్మ వార్లు వెలువడం శుభాశుచికం అని,గ్రామస్తులు అందరూ కూడా తొందరలోనే జరుగబోయే అమ్మవార్ల జాతర ను మన గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. కావున గ్రామస్థులు అంత అమ్మవార్లను దర్శించుకొవలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం కోయ పూజారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శంకరపట్నంలో కమ్మేసిన పొగమంచు

శంకరపట్నం : వాస్తవం



శంకరపట్నం మండలంలోని గ్రామాలలో శుక్రవారం ఉదయం ఆరు గంటల నుంచి 11 గంటల వరకు దట్టమైన పొగ మంచు కమ్ముకున్నాయి. ఉదయం వేళ గ్రామాలలో మొత్తం పొగమంచుతో కప్పబడటంతో రోడ్లపై ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కని పించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. ముఖ్యంగా స్కూల్‌కు వెళ్లే చిన్నారులు,ద్విచక్ర వాహనదారులు ప్రమాద భయంతో లైట్లు వేసుకొని నెమ్మదిగా ప్రయాణించ ల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్లదారులు కూడా స్పష్టంగా కనిపించక వాహనదా రులు అప్రమత్తంగా ముందుకు సాగాల్సి వచ్చింది. గ్రా మంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు పూర్తిగా మంచు పొగల్లో మునిగిపోవడంతో ప్రమాదాలు జరగకుండా స్థానికులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

వాస్తవం




# మూసీ కాలుష్యం కంటే కొందరి కడుపులోని విషం ప్రమాదకరం

## విపక్ష సభ్యులకు సీఎం హితవు

**హైదరాబాద్, జనవరి 02:**

కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు.మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జలవనరులను కలుషితం చేసి కబ్జాలు పెట్టి ఫాంహౌస్‌లు నిర్మించారని.. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారని మండిపడ్డారు. అందుకే ఆ డ్రైనేజీలను కూలగొట్టి.. కబ్జాలపై చర్యలు తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అయితే మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. గతంలో గుజరాత్‌లో సబ ర్మతి నది అభివృద్ధి కోసం 60 వేల కుటుంబాలను మరో ప్రాంతానికి తరలించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. యూపీలో గంగా నది ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశార న్నారు. నది పరివాహక ప్రాంతాల అభివృద్ధిని బీజేపీ ఎన్నికల అజెం డాగా మర్చిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతి రేకించట్లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్ర త్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళన కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచామన్నారు. 3 సం



స్థల జాయించ్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ చేపడుతున్నట్లు వివరించారు. గోదావరి నుంచి 20 టీఎంసీలు నగరానికి తరలించేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.నగరం దాహార్తి తీర్చేందుకు 15 టీఎంసీలు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. మరో 5 టీఎంసీలు గండిపేటకు తరలించాలని యోచన తమ ప్రభుత్వానికి ఉందని వివరించారు. మూసీ పరివాహాక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు.

# రేవంత్ ముఖ్యమంత్రా ? స్ట్రీట్ రౌడీనా ?

## అసెంబ్లీని బూతులమయం చేశారు

## ప్రతిపక్షానికి మైక్ ఇవ్వరా

## మూసీకంటే సీఎం మాటల కంపు ఎక్కువ

## అసెంబ్లీ సమావేశాలను బాయికాట్ చేస్తున్నాం

## మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటన

**హైదరాబాద్, జనవరి 2:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బాయికాట్ చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు మీడియాకు తెలియజేశారు. గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుందన్నారు. స్పీకర్, ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బాయ్ కాట్ చేస్తున్నామని మాజీ మంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ తీరు చూస్తుంటే శాసనసభ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.బీఏసీ మీటింగ్‌కు ప్రభుత్వం తరపున గంటన్నర లేటుగా వచ్చారని.. అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీని బూతులమయం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి మైక్ ఇవ్వరా అని ప్రశ్నించారు. పార్లమెంటులో మోదీని రాహుల్ గాంధీ తిట్టడంలేదా అని నిలదీశారు. అసెంబ్లీలో తాను సీఎం గురించి మాట్లాడితే తప్పు ఏంటి అంటూ ఫైర్ అయ్యారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లాగా, సీఎల్పీ మీటింగ్‌లాగా మార్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ కంపు కంటే సీఎం నోటి నుంచి వచ్చే మాటల కంపు ఎక్కువంటూ విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక స్ట్రీట్ రౌడీనా అని అన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి, నీళ్ల ద్రోహి అని.. కేసీఆర్‌ను ఇష్టం వచ్చినట్లు సీఎం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ఆరోపించారు. ప్రతి దానికి కమీషన్లు తీసుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.



## మూసీ పేరుతో ఇండ్లను కూల్చివేస్తే ఊరుకోం

### బుల్డోజర్ల కింద పడుకుని అడ్డుకుంటాం : అసెంబ్లీలో హరీష్‌రావు

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు.మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సర్కార్ రౌడీల సామ్రాజ్యాన్ని నిర్మిస్తోంది

## హత్యాయత్నంపై స్పందించిన గాలి జనార్దన్ రెడ్డి

**బళ్లారి:** తనపై జరిగిన హత్యాయత్నంపై గాలి జనార్దన్ రెడ్డి స్పందించారు. బళ్లారి లోని హవంబావీ సమీపాన బ్యానర్ విషయంలో ఘర్షణ జరిగిందని తెలుసుకుని వచ్చానని తెలిపారు. ఆ సమయంలో తనపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని చెప్పారు. ఇప్పుడు వాల్మీకి విగ్రహం ద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రయత్నించారని ఆరోపించారు. భరత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి పెద్ద నేరస్తుడు అని అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రౌడీల సామ్రాజ్యాన్ని నిర్మిస్తోందని మండిపడ్డారు.



## గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం

### బళ్లారిలో తీవ్ర ఉద్రిక్తత



కర్నాటక మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. గురువారం రాత్రి బళ్లారి లోని హవంబావీ ప్రాంతంలో ఆయన ఇంటి వద్దే కాల్పులు జరిగాయి. బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి సన్నిహితుడు సతీశ్ రెడ్డినే ఈ కాల్పులకు పాల్పడ్డారు. అయితే ఈ కాల్పుల నుంచి గాలి జనార్దన్ రెడ్డి తప్పించుకు న్నారు. మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటు సందర్భంగా ఫ్లెక్సీపై చెలరేగిన వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసిం ది. ఈ క్రమంలోనే గన్‌మెన్ తుపాకి లాక్కున్న సతీశ్ రెడ్డి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ప్రతిఘటించిన జనార్దన్ రెడ్డి అనుచరులు కూడా ఎదురుకాల్పులు జరపడంతో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మృతిచెందగా.. సతీశ్ రెడ్డికి బుల్లెట్ గాయమైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో బళ్లారిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## కలుషిత నీటి ఘటన

### 10 మంది మృతి : ఇండోర్ మేయర్



**ఇండోర్:** దేశంలోనే స్వచ్ఛనగరంగా పేర్కొనే బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కలుషిత తాగునీటి వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భగీరథ్‌పురలో జరిగిన ఈ ఘటనలో ఇప్పటి వరకూ 10 మంది మరణించినట్లు ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ శుక్రవారం తెలిపారు. కలుషిత నీరు తాగి డయేరియాతో ఈ మరణాలు సంభవించినట్లు పేర్కొన్నారు.భగీరథ్‌పుర నుంచి సేకరించిన తాగునీటిని ల్యాబ్‌కు పంపి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో కలుషిత నీరు తాగడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ల్యాబ్ నివేదిక నిర్ధారించినట్లు వెల్లడించారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా ఆ ప్రాంతంలోని తాగునీరు కలుషితమైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇక ఈ ఘటనలో సుమారు 100 మందికిపైగా స్థానికులు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కేసీఆర్..సభకు రావాలి



**హైదరాబాద్, జనవరి 2 :** కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా, సభలో మాట్లాడకుండా ఉంటే ఇక బీఆర్ఎస్‌ను దేవుడు కూడా కాపాడలేడని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పాల మూరు-రంగారెడ్డి ఇన్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి ఎందుకు మార్చారో ఆయనే స్వయంగా అసెంబ్లీకి వచ్చి సమాధానం చెప్పాలని కోరారు. శుక్రవారం శాసనమండలి ఆవరణలో ఆమె మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. బబుల్ షూటర్ల(బుడగలు పేల్చేవారి) వల్లే పార్టీకి ట్రబుల్స్ వచ్చాయని వ్యాఖ్యానించారు. హరీశ్ కారణంగానే మొదటి ప్యాకేజీ దెబ్బతిందని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఇబ్బందుల్లో పడిందని ఆరోపించారు. "రేవంత్‌తో కేసీఆర్ మాటలు పడాల్సిన అవసరం ఏముంది? తెలంగాణ ప్రజల కోసం అసెంబ్లీకి వచ్చి మాట్లాడి, తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి" అని డిమాండ్ చేశారు. బబుల్ షూటర్లకు పెత్తనమిచ్చి సభలో మాట్లాడిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పారు. పాలమూరులో ప్యాకేజీని అమ్ముకున్న హరీశ్‌రావు కాకుండా పూర్తి అవగాహన ఉన్న కేసీఆర్ వచ్చి మాట్లాడితే బాగుంటుందని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌ను చేయడం కన్నా అన్యాయం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. హరీశ్ సభలో మాట్లాడితే కాంగ్రెసతో మ్యాచ్ ఫిక్సింగ్ అవుతుందన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి ఛాంబర్‌కు వెళ్లి హరీశ్‌రావు ప్రత్యేకంగా మాట్లాడుకున్నది అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. అలాంటి వ్యక్తికి నీళ్ల గురించి మాట్లాడే అవకాశమిస్తే బీఆర్ఎస్‌కు నష్టమేనని చెప్పారు.బీఆర్ఎస్‌లో కేటీఆర్, హరీశ్‌లిద్దరూ పిల్లకాకులేనని, కేసీఆర్ డైరెక్షన్‌లో పని చేస్తున్నారన్నారని, తాను మాత్రం మొదటి నుంచి స్వతంత్రంగా పని చేశానని కవిత అన్నారు. బీఆర్ఎసపై పూర్తిగా మనసు విరిగిందని, కేసీఆర్ పిలిచినా మళ్లీ వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. తెలంగాణకు స్వీయ రాజకీయ శక్తి అవసరమని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేస్తానని అన్నారు. తాను సెప్టెంబరు 3న రాజీనామా చేశానని, నాలుగు నెలలుగా ఆమోదించలేదని, ఈ నేప థ్యంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిశానని తెలిపారు. ఈ నెల 5న మండలిలో మాట్లాడతానని, ఎమ్మెల్సీ పదవికి ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చిందో ప్రజలకు వివరిస్తానని ప్రకటించారు. కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడంపై కూతురుగా తన రక్త మరుగుతోందని కవిత అన్నారు. సీఎం తన మాట తీరు మార్చు కోవాలని హెచ్చరించారు. పాలమూరుకు తీరని అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని ఎన్నిసార్లు ఉరి తీయాలని ప్రశ్నించారు.రాయలసీమ లిఫ్ట్ పథకాలపై కోర్టు స్టేలు ఉన్నప్పటికీ చంద్రబాబు, జగన్ రాజకీయాలకు అతీతంగా నిర్మాణ పనులు కొనసాగించారని చెప్పారు.

# నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్






## మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి క్లారిటీ

**హైదరాబాద్, జనవరి2 :** మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రసావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.నరేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని ఆగ్రహంవ్యక్తం చేశారు.